**శనివారం**
**4 ఏప్రిల్ 2026**
**సంపుటి: 18 సంచిక:79**
**పేజీలు : 04, వెల రూ. 2రూ/**
**ఎడిటర్ : మజ్జి శివ కుమార్..**

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)


## అతిభీకరంగా యుద్ధం

**35వ రోజూ పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తలు**
**47 డ్రోన్లు, 18 బాలిస్టిక్, నాలుగు క్రూయిజ్ క్షిపణులను కూల్చేసిన యూఏఈ**
**1,000 మంది హిజ్బుల్లా యోధులు హతం: ఐడీఎఫ్**



### రానున్న మూడు రోజులు
## ఓ మోస్తరు వర్షాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాబోయే మూడు గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది.వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల

వివరాలు2లో..

### సిఆర్‌డిఎ గుర్తించిన
# ప్రాంతమంతా రాజధానే


**సీఎం చంద్రబాబు**



అమరావతి : అమరావతి నాశనం అయినా పర్వాలేదని అనుకున్నారు. కానీ మనం శాసనం చేసుకున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అభినందనలు తెలియచేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు సిఎం స్వీట్లను తినిపించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు మీడి యాతో మాట్లాడుతూ .... పార్లమెంట్‌లో 50 పార్టీలు ఉంటే వైసిపి మినహా అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పించే అంశంపై మద్దతు పలికాయ న్నారు. ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు మాత్రం రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహ రించా రని విమర్శించారు. అమరావతికి చట ్టబద్దత కల్పించే బిల్లు ను పార్లమెంట్‌లో వ్యతిరేకించారని మండిపడ్డారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్దత వస్తుందని వెల్లడించారు. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోడి, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలను, ఎంపీలను అభినందిస్తున్నానన్నారు. లోక్‌సభ స్పీకర్ కు, రాజ్యసభ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియచేస్తు న్నామన్నారు. రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగత బేధాభిప్రాయాలు ఉన్నప్పటికీ అన్ని పార్టీలు సహకారం ఇచ్చాయన్నారు. కానీ ఒక్క వైసిపి మాత్రమే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహ రించిందని తెలిపారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు కూడా సహకరిస్తాయి... కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదని పట్టుదలగా వ్యవహరించారు అని చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతి నాశనం అయినా పర్వాలేదని అనుకున్నారు. కానీ మనం శాసనం చేసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ రాజముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాయని హర్షాన్ని వ్యక్తం చేశారు. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు అని అన్నారు. విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లోనూ భావోద్వేగాలు ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. తెలుగు జాతి ప్రయోజనాల కోసం సంపద సృష్టికి ఓ ప్రాంతం తయారు కావాలనే హైదరాబాద్ లో సైబరాబాద్ నిర్మాణం చేశామని తెలిపారు. రెండు ప్రాంతాలకూ సమన్యాయం చేయాలని ఆ రోజు చెప్పామని, చాలా

వివరాలు2లో..

## డ్రగ్స్ కేసులో ఐఎఎస్ అధికారి కుమారుడు




హైదరాబాద్ : తెలంగాణ ఈగల్ టీము దాడిలో ఎపికి చెందిన ఐఎఎస్ అధికారి కుమారుడు డ్రగ్స్ కేసులో చిక్కారు. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. ఈగల్ టీము అధికారుల కథనం ప్రకారం... గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ లోని క్వాక్ ఎరినా పబ్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న పక్కా సమాచారంతో తెలంగాణ ఈగల్ టీము బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేసింది. ఆ సమయంలో పబ్‌లో ఉన్న 60 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా వారిలో ఎనిమిది మందికి పాజిటివ్ వచ్చింది. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఎఎస్ అధికారి కుమారుడు కూడా ఉన్నారని సమా చారం. ఈ మత్తు పదార్థాలు ఎక్కడ నుంచి వచ్చాయి? ఎవరి ద్వారా వచ్చాయి? అనే కోణంలో విచారణ జరుగుతోంది. పబ్‌లోనే మత్తు పదార్థాలు తీసుకు న్నారా? లేక బయట తీసుకుని పబ్బులోకి వచ్చారా? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉందని, వీటిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించిన అనంతరం పూర్తి వివరా లను వెల్లడిస్తామని ఈగల్

వివరాలు2లో..

### నేడు 73 మండలాల్లో
## తీవ్ర వడగాడ్పులు



-అమరావతి : రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరగడంతో ఈ నెల 4న 73 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 17 మండలాల్లో వడగాడ్పులు, 5న 32 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 21 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ప్రఖర్ జైన్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లాలో 16, విజయనగరం 24, పార్వతీపురం మన్యం 15, అల్లూరి 3, పోలవరం 9, అనకాపల్లి 2, కాకినాడ 3, తూర్పుగోదావరి 1 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. అలాగే

వివరాలు2లో..

## భారత నౌకాదళంలోకి 'తారాగిరి'

-అత్యాధునిక యుద్ధనౌక జాతికి అంకితం
-దేశాభివృద్ధికి సముద్ర భద్రత కీలకం : కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్




(విశాఖపట్నం) :భారత సముద్ర భద్రతలో మరో కీలక అడుగు పడింది. నావికాదళ అమ్ములపొదిలోకి సరికొత్త అస్త్రం వచ్చింది. స్వదేశీ సాంకేతికతతో నిర్మితమైన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ నౌక ఐఎన్ఎస్ తారాగిరి (ఎఫ్41) శుక్రవారం భారత నౌకాదళంలో చేరింది. విశాఖపట్నం నావెల్ డాక్ యార్డ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై నౌకను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి బలమైన నౌకాదళం అత్యవసరమన్నారు. దేశాభివృద్ధికి సముద్ర భద్రత ఎంతో కీలకమని పేర్కొన్నారు. దేశ వాణిజ్యంలో సుమారు 95 శాతం సముద్ర మార్గాల ద్వారానే జరుగుతోందన్నారు. ఇంధన భద్రత కూడా సముద్రాలపై ఆధారపడుతోందని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనిశ్చిత పరిస్థితుల్లో భారత నౌకాదళం ఇండియన్ ఓషన్ ప్రాంతంలో 24 గంటల పర్యవేక్షణ కొనసాగిస్తోందని తెలిపారు. సముద్ర మార్గాల్లో వస్తువుల రవాణా నిరంతరంగా సాగేందుకు, వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్ల భద్రత కోసం నౌకాదళం

వివరాలు2లో..

# పార్లమెంట్ సమావేశాలు పొడిగింపు

**మహిళా రిజర్వేషన్, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులు ప్రవేశపెట్టేందుకే**
**అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే- కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల ధ్వజం**



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఉభయ సభలు గురువారం వాయిదా పడ్డాయి. అయితే అసాధారణ రీతిలో వాటిని పొడిగించారు. దీంతో స్వల్ప విరామం తర్వాత ఏప్రిల్ 16న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఒక పక్క దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి నెలకొనగా, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేసేందుకు, లోక్‌సభ సీట్ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచేందుకు ఉద్దేశించిన బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు లేదా నారీ వందన్ అధినియం, 2023ను ఎలాగైనా ఆ సమావేశాల్లో ఆమోదించాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. వాస్తవానికి మార్చి 9న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల రెండవ భాగం ఏప్రిల్ 2న ముగియాల్సి ఉన్నప్పటికీ, కార్యకలాపాలు ముగిసిన తర్వాత ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేయలేదు.సమావేశాలను పొడిగిస్తున్నామని, పొడిగించిన సమావేశాల్లో కొన్ని కీలక చట్టాలను చేపట్టనున్నట్టు మంత్రి కిరణ్ రిజిజు రాజ్యసభకు తెలిపారు. కాగా, ఇలా బడ్జెట్ సమావేశాల పొడిగింపు అసాధారణంగా పలువురు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి

వివరాలు2లో..

# అస్సాంలో యూసీసీ అమలు చేస్తాం



**చొరబాటుదారులు**
**నాలుగు పెళ్లిళ్లు చేసుకుండా అడ్డుకుంటాం**
**సివిల్ కోడ్స్ పై అమిత్ షా**

అస్సాం: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాజపా అగ్ర నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. గోల్‌పాడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కీలక వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందన్నారు' ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అస్సాం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారు" అని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. ఈ సందర్భంగా ఇటీవల మేఘాలయలో

వివరాలు2లో..

### మైలాపూర్ నుంచి తమిళసై..
## పోటీకి దూరంగా అన్నామలై



# యువ ఓటర్లే విజయ్ లక్ష్యం

**ఉత్సాహంగా ప్రచారం ప్రారంభించిన అభ్యర్థులు**



చెన్నై:తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే కూటములకు ప్రత్యామ్నాయం అంటూ వచ్చిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) యువ ఓటర్లే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. వారిని లక్ష్యంగా చేసుకునే టీవీకే అధినేత విజయ్ మ్యానిఫెస్టోను రూపొందించినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ, గ్రామీణ యువతను ఆకర్షించేలా విద్య, ఉద్యోగాలు, అందుకోసం ఆర్థిక సహకారంలాంటి ప్రభావవంత హామీల్ని టీవీకే తెచ్చింది. ఇది యువతలో

వివరాలు2లో..

## ఢిల్లీలో భూప్రకంపనలు



## రానున్న మూడు రోజులు ఓ మోస్తరు వర్షాలు

మొదటి పేజీ తరువాయి

కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసిందిప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## భారత నౌకాదళంలోకి 'తారాగిరి'

మొదటి పేజీ తరువాయి

ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. డిజిటల్ యుగంలో సముద్ర అడుగున ఉన్న ఇంటర్నెట్ కేబుళ్ల భద్రత కూడా అత్యంత ముఖ్యమైందని, వాటికి నష్టం కలిగితే ప్రపంచ వ్యవస్థపై ప్రభావం పడుతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సముద్ర భద్రతను విస్తృత దృక్పథంతో చూడాల్సిన అవసరముందన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో భారత నౌకాదళం ఎప్పుడూ ముందుండి సహాయక చర్యలు చేపడుతుందని తెలిపారు. నౌకాదళ శక్తిని తారాగిరి మరింత పెంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత నౌకాదళ అధిపతి దినేష్ కె.త్రిపాఠి మాట్లాడుతూ మారుతున్న సముద్ర భద్రతా పరిస్థితులకనుగుణంగా నౌకాదళం సిద్ధంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా 200కుపైగా ఎంఎస్ఎంఇల భాగస్వామ్యంతో నిర్మితమైన తారాగిరి నౌక భారత స్వయం సమృద్ధి, సాంకేతిక సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.ప్రత్యేకతలివీ..ప్రాజెక్ట్ 17ఎ కింద రూపొందిన తారాగిరి యుద్ధనౌక నాలుగో ఫ్రిగేట్ కాగా, దీనిని ముంబయికి చెందిన మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించింది. సుమారు 6,670 టన్నుల బరువుతో ఉన్న ఈ నౌకలో 75 శాతానికిపైగా స్వదేశీ పరికరాలు వినియోగించారు. తారాగిరి అత్యాధునిక స్టెల్త్ సాంకేతికతతో రూపొందించారు. శత్రువుల రాడార్లకు చిక్కకుండా సముద్రంలో రహస్యంగా కార్యకలాపాలు నిర్వహించగల సామర్థ్యం దీనికి ఉంది. ఈ నౌక అధిక వేగంతో ప్రయాణించడంతోపాటు దీర్ఘకాలం సముద్రంలోనే ఉండి యుద్ధ కార్యకలాపాలు నిర్వహించగలదు. ఇందులో బ్రహ్మోస్ వంటి సూపర్ సోనిక్ ఉపరితల క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల రక్షణ క్షిపణులు, ఆధునిక రాడార్, సోనార్ వ్యవస్థలు, జలాంతర్గాములను ఎదుర్కొనే టార్పెడో వ్యవస్థలు అమర్చారు. యుద్ధ కార్యకలాపాలకే కాకుండా సముద్ర భద్రత, దొంగల దాడుల నివారణ, తీర ప్రాంత పర్యవేక్షణ, విపత్తుల సమయంలో సహాయక చర్యలలో కూడా ఈ నౌక కీలకపాత్ర పోషించనుంది.

## డ్రగ్స్ కేసులో ఐఎఎస్ అధికారి కుమారుడు

మొదటి పేజీ తరువాయి

టీం అధికారులు తెలిపారు. డ్రగ్స్ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వారి వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరించారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ మత్తు దందా నియంత్రణ కావడంలేదు. డ్రగ్స్ నెట్‌వర్క్‌పై ప్రత్యేక విభాగం ఈగల్ టీం దాడులు నిర్వహిస్తున్నప్పటికీ హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ వ్యాప్తి కొనసాగుతోంది.

## నేడు 73 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం 2, పోలవరం 2, అనకాపల్లి 1, కాకినాడ 2, తూర్పుగోదావరి 3, ఏలూరు 4, ఎన్‌టిఆర్ 1, పల్నాడు 2 మండలాల్లో వడగాడ్పులు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. వడగాడ్పులు వీస్తున్నందున మహిళలు, పిల్లలు, వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఢిల్లీలో భూప్రకంపనలు

: అఫ్గానిస్థాన్‌లో 5.9 తీవ్రతతో సంభవించిన భూకంపం ప్రభావం భారత్‌లోనూ కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీలో పలుచోట్ల భూమి కంపించింది. అలాగే, పంజాబ్, హరియాణా, జమ్మూకశ్మీర్, కార్గిల్‌లోనూ భూ ప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. ఈ ప్రకంపనల ధాటికి శ్రీనగర్‌లోని పలు ఇళ్లలోని ఫ్యాన్‌లు, షాండ్లియర్లు ఊగిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## పార్లమెంట్ సమావేశాలు పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

పొందేందుకే ప్రభుత్వం ఆదరాబాదరగా ఈ బిల్లులను ఆమోదించడానికి ప్రయత్నిస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని విపక్ష నేత మల్లికార్జున ఖర్గే విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత అఖిలపక్షాన్ని సమావేశపరిచి వీటిపై చర్చించాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

# అతిభీకరంగా యుద్ధం

టెహ్రాన్/ బీరుట్/ జెరూసలేం/అబుదాబీ, ఏప్రిల్3: ఇరాన్, -అమెరికా- యెల్ మధ్య యుద్ధ ఘర్షణ తీవ్రమవుతోంది. పశ్చిమాసియాలో 35వ రోజైన శుక్రవారం ఇటు ఇరాన్, అటు గల్ఫ్ ప్రాంతాల్లో భీకర దాడులు కొనసాగాయి. బీరుట్‌లోని హిజ్బుల్లా మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ నగరమంతా మూడు పెద్ద పేలుడు శబ్దాలు ప్రతిధ్వనించాయని రాయిటర్స్ పేర్కొంది. ఇరాన్‌లో గల్ఫ్ ఓడరేవు అయిన చారక్ పై అమెరికా -ఇజ్రాయెల్ దాడిలో ఒకరు మృతి చెందారుఒక ప్యాసింజర్ టెర్మినల్, పౌర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. మరోవైపు 18 బాలి స్టిక్ క్షిపణులు, 47 డ్రోన్లు, 4 క్రూయిజ్ క్షిపణులను అడ్డుకున్నామని యూఏఈ వెల్లడించింది. ఈ మేరకు యూఏఈ రక్షణ మంత్రి త్వశాఖ ఎక్స్‌లో పేర్కొంది. ఇంకోవైపు టెహ్రాన్‌లోని విశ్వవిద్యాలయ ప్రాంగణం, విమా నాశ్రయంపై దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభు త్వ మీడియా వెల్లడించింది. కువైట్‌లో అల్-షువైఖ్ పోర్టులో ఆగిన అమెరికా ఉభయ చర నౌకలపై దాడి చేసినట్లు టెహ్రాన్ తెలిపింది. రెండు వారాల్లో మూడోసారి కువైట్ లోని చమురు శుద్ధి కర్మాగారంపై దాడి జరిగిందని అల్‌జజీరా పేర్కొందిఇరాన్ దాడి లో డీశాలినేషన్ ప్లాంట్ దెబ్బతిన్నదని కువైట్ తెలిపింది. మరోపక్క అమెరికా బ్లాక్ హాక్‌ను కూల్చివేశామని ఇరాన్ మీడియా పేర్కొంది. యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్జీసీ పేర్కొం ది. గల్ఫ్ ప్రాంతమంతటా అమెరికాకు చెందిన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని, తమ 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 4' 91వ దశలో భాగంగా కొత్త విడత దాడులు నిర్వహించినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. యూఏఈలోని ఒక స్థావరం వెలుపల అమెరికన్ ఫైటర్ పైలట్లు, ఫ్లైట్ ఇంజనీర్ల బృందంపై బాలిస్టిక్ క్షిపణులు దాడి చేశాయని తెలిపిందిఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్‌లో భాగమైన సరా యా అవ్లియా అల్-దామ్, గత 24 గంటల్లో అమెరికా స్థావరాలను లక్ష్యంగా ఐదు దాడులు చేశామని తెలిపింది. టెల్ అవీవ్, ఎయిలాట్లలో ఇజ్రాయెల్ లక్ష్యాలపై మళ్లీ దాడులు జరిపినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. ఖేష్మ్ ద్వీపం సమీపంలో శత్రు యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. ప్రభుత్వ మీడియా నివేదికల ప్రకారం.. ఖేష్మ్ ద్వీపానికి దక్షిణాన ఒక 'శత్రుయుద్ధ విమా నాన్ని లక్ష్యంగా చేసుకున్నామని పేర్కొంది. దాడికి గురైన ఆ జెట్ విమానం హెంగమ్, ఖేష్మ్ ద్వీపాల మధ్య ఉన్న గల్ఫ్‌జలాల్లో కూలిపోయిందని ఆరోపించింది.యెమెన్ నుంచి తమ భూభాగం వైపు ప్రయోగించిన ఒక క్షిపణిని గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుం చి ఇది నాలుగో ఘటన. ఇజ్రాయెల్ హోమ్ ఫ్రంట్ కమాండ్ ముందస్తు హెచ్చరికలు జారీచేయడంతో పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. మరోపక్క తీవ్రఉద్రిక్తల నేపథ్యం లో ఇరాన్, లెబనాన్‌లో ఇప్పటి వరకు సుమారు 1,000 మంది హిజ్బుల్లా కార్యక ర్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ మృతులలో హిజ్బుల్లా చీఫ్ రద్వాన్ దళానికి చెందిన వందలాది మంది ఉన్నారు. గత 24 గంటల్లో, హిజ్బుల్లా ఇజ్రా యెల్‌పైకి 130 రాకెట్లను ప్రయోగించింది. అయితే, కొన్ని నగరాలపై పడడంతో తీవ్రనష్టాన్ని కలిగించాయి.

# సిఆర్‌డిఎ గుర్తించిన ప్రాంతమంతా రాజధానే

మొదటి పేజీ తరువాయి

అంశాలు పరిష్కారం కాకున్నా విభజన జరిగింది అని చెప్పారు. ఆర్థిక కష్టాలు, రాజధాని లేదు, వనరులు లేవు అన్నీ ఇబ్బందులేనని ... అక్కడి నుంచే మొదలయ్యాం అని వివరించారు. అప్పాయింటెడ్ డే జూన్ 2 కంటే ముందే తెలంగాణలో ఉన్న 7 పోలవరం ముంపు మండలాలు ఏపీలో కలపాలని కోరానన్నారు. తెలంగాణకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదు అని, తెలంగాణాకు నష్టం కలగాలని ఎప్పుడూ కోరుకోను అని స్పష్టం చేశారు. ఇవాళ హైదరాబాద్ లో ఇంతటి సంపద కలిగిందంటే సైబరాబాద్ లాంటి నగరాల నిర్మాణమేనన్నారు. చాలా మంది ఎంపీలు గుర్తించి పార్లమెంటులోనూ ఇది ప్రస్తావించారని, ఆ గౌరవాన్ని ఎప్పుడూ పోగొట్టుకోను అని చంద్రబాబు తెలిపారు. రాజధాని లేకుండా విజయవాడకు వచ్చామని, ఒక ఎస్ఈ కార్యాలయంలో ఆఫీసు ఏర్పాటు చేసుకుని, బస్సులో బస చేసి కార్యకలాపాలు ప్రారంభించామని తెలిపారు. ఏమీ లేకుండా రాష్ట్రం ఏర్పడిందనటానికి అవే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. శివరామకృష్ణన్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తే 46 శాతం మంది ప్రజలు విజయవాడ- గుంటూరు మధ్య రాజధానికి ఏర్పాటుకు అనుకూలమని వెల్లడించారు. అయితే వైసిపి చాలా డ్రామాలు ఆడిందని ఆరోపించారు. అధికార వికేంద్రీకరణ చేస్తూనే మనకంటూ ఓ రాజధాని ఉండాలని తాము సంకల్పం చేశామన్నారు. ఆ సంకల్పంలో భాగమే మూడు ప్రాంతాలకు సమాన దూరంలో ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేశామన్నారు. రాష్ట్రం మధ్యలో ఉన్న ప్రాంతంగా, కనెక్టివిటీ పరంగా, భౌగోళికంగా, చారిత్రాత్మక ప్రదేశంగా రాజధానిగా ఎంపిక చేసి ప్రణాళికలు చేశామని తెలిపారు. అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేశాక భూమిని సమీకరించి సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశామని వివరించారు. సింగపూర్ ఒక్క పైసా తీసుకోకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి మనకు ఇచ్చిందని తెలిపారు. అత్యంత సారవంతమైన, ఖరీదైన భూములు ఇవి అని చెప్పారు. పిలుపు ఇవ్వగానే 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలను ఇచ్చారు అని, ప్రభుత్వ భూమి కూడా కలిపితే 54 వేల ఎకరాలు అందుబాటులోకి వచ్చింది అని తెలిపారు. అభివృద్ధిలో రైతులను కూడా భాగస్వాములను చేసేలా వినూత్నమైన ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ను తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. తమ భవిష్యత్తు బాగుంటుందని రైతులకూ విశ్వాసం కలిగిందన్నారు. జరీబు భూములు కలిగిన వారికి 450 కమర్షియల్, 1000 గజాలు రెసిడెన్షియల్ రిటర్నబుల్ ప్లాట్ లు ఇచ్చామన్నారు. ప్రతీ ఏటా యాన్యుటీ కూడా రైతులకు ఇస్తున్నామన్నారు. భూమిలేని రైతులకు కూడా పెన్షన్లు అదనంగా ఇస్తున్నామని తెలిపారు. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఇవన్నీ చేశామన్నారు. శంషాబాద్ లో భూములు ఇచ్చిన వారంతా కోటీశ్వరులు అయ్యారని తెలిపారు. సిటీ రీజియన్ 56 మండలాలు, 8603 చదరపు కిలోమీటర్లమేర, 117 చదరపు కిలోమీటర్ల క్యాపిటల్ సిటీని నిర్దేశించామని సిఎం తెలిపారు. 11 నెలల్లో సచివాలయం, అసెంబ్లీ భవనాలను నిర్మాణం చేశామన్నారు. ట్రాన్సిట్ అంటే దానిని తాత్కాలికం అని వక్రీకరించారనీ... 2016 జూన్ నుంచే ప్రభుత్వ కార్యకలాపాలు అన్నీ అమరావతి నుంచే నిర్వహించామని చంద్రబాబు వివరించారు. అమరావతిని వ్యతిరేకించిన గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారు అని సిఎం చంద్రబాబు ప్రసంగించారు.

# మైలాపూర్ నుంచి తమిళిసై.. పోటీకి దూరంగా అన్నామలై

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ (దీజేపీ) అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాల్లో భాగంగా ఆ పార్టీకి 27 సీట్లు దక్కగా.. అన్ని స్థానాలకూ శుక్రవారం అభ్యర్థులను ప్రకటించింది. కేంద్రమంత్రి ఎల్. మురుగన్ అవనాశి నుంచి బరిలో దిగనుండగా.. తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మైలాపూర్ నుంచి పోటీ చేయనున్నారుపార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. తన తండ్రి ఆరోగ్యం దృష్ట్యా ప్రచార బాధ్యతలను మాత్రమే అప్పగించాలని పార్టీని కోరినట్లు సమాచారం. దీంతో ఆయన్ను పోటీకి దూరంగా ఉంచినట్లు తెలుస్తోంది. అభ్యర్థుల జాబితా ప్రకటన వేళ కన్నూరు ఎన్నికల ప్రచారంలో ఉన్న అన్నామలై.. పార్టీ అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. భాజపా, ఎన్డీయే అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.భాజపా మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వానతి శ్రీనివాసన్ కోయంబత్తూరు (నార్త్) నుంచి పోటీ చేయనున్నారు. గతంలో కోయంబత్తూరు (సౌత్) స్థానంలో సినీ నటుడు కమల్‌హాసన్‌పై విజయం సాధించడం ద్వారా ఈమె వార్తల్లో నిలిచారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సత్తూరు నుంచి పోటీ చేయనున్నారు. గత ఎన్నికల్లో ఆయన తిరునల్వేలి నుంచి బరిలో దిగారు. తమిళనాడులోని 234 స్థానాలకు గానూ ఏప్రిల్ 23న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# యువ ఓటర్లే విజయ్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ఈ హామీల్ని యువతకు వేగంగా చేరవేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు టీవీకే ఐటీ విభాగం శ్రమిస్తోంది.గ్రామ పంచాయతీల్లోనే ఉద్యోగఉన్నచోటే ఉద్యోగం పేరుతో యువతను ఆకట్టుకునే హామీలిచ్చారు విజయ్. రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా 'ముఖ్యమంత్రి ప్రజా సేవామిత్ర' పథకాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి ఉద్యోగాలొస్తాయని చెబుతున్నారు. మరోవైపు రాష్ట్రంలోని కంపెనీలకూ ఓ నిబంధన పెడతామని చెప్పారు. 75శాతం ఉద్యోగాలు తమిళులకే ఇచ్చేలా చేస్తామని తెలిపారు. ఇలా చేసిన వారికి రాష్ట్ర జీఎస్టీలో 2.5శాతం రాయితీ, విద్యుత్తు టారిఫ్‌లో రాయితీ ఉంటుందని వివరించారు. ప్రభుత్వపరంగా సేకరించే ఉత్పత్తుల్లో ఆయా సంస్థలకు ప్రాధాన్యమిస్తామనడం ఆకట్టుకుంటోంది. ఉద్యోగ వేటలో అలసిపోయిన యువతకూ ఊరటనిచ్చేలా ఇంకో హామీ ఇచ్చారు. 29 ఏళ్లు పైబడినా నిరుద్యోగులుగా మిగిలిన వారికి నెలవారీ భృతి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. గ్రాడ్యుయేట్స్‌కు రూ.4వేలు, డిప్లొమా పూర్తి చేసిన వారికి రూ.2వేలు ప్రకటించారు. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రత్యేక యువ సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామంటున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ఏటా 5 లక్షల మందికి ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడంతోపాటు వారికి నెలవారీ స్టైపెండ్ ఇచ్చేలా వరాలు గుప్పించారు. గ్రాడ్యుయేట్స్‌కు నెలకు రూ.10వేలు, ఐటీ గ్రాడ్యుయేట్స్‌కు రూ.8వేలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరిచారు. రాష్ట్రంలో 5.67 కోట్ల మంది ఓటర్లున్నారు. వారిలో తొలిసారి ఓటర్లు, 40ఏళ్లలోపు యువ ఓటర్లు కలిపి.. సుమారు 3 కోట్ల మంది ఉంటారనేది అంచనా. మత్తు వదిలించేందుకు.తమిళనాడులో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా ఉన్నాయని విజయ్ ఆరోపిస్తున్నారు. ఇవి లేని రాష్ట్రాన్ని చూడాలనే లక్ష్యంతో తాము పని చేస్తామని చెతున్నారు. 'మత్తు రహిత తమిళనాడు'ను చేసేందుకు యువతను భాగస్వాములను చేస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'తమిళనాడు యువ సలహా మండలి' ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.చదువులకు తోడుగా. యువతతో పాటు కుటుంబాలకు ఊరటనిచ్చేలా కొన్ని హామీల్ని మేనిఫెస్టోలోకి తీసుకొచ్చారు. ఆర్థిక భారాన్ని తగ్గించేలా ప్రణాళికలు వెల్లడించారు. 8వ తరగతి నుంచి పీహెచ్‌డీ దాకా చదువుపై బెంగ లేకుండా బ్యాంకుల్లో హామీ పత్రాలు సమర్పించకుండా రూ.20 లక్షల దాకా వడ్డీలేని రుణాలు ఇప్పించే పథకాన్ని తెస్తామన్నారు. చదువులు పూర్తయ్యాక వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు సాయాన్ని ప్రకటించారు. నిజాయతీగా ఉన్న యువతకు రూ.25 లక్షల వరకు వడ్డీలేని, గ్యారంటీ అక్కర్లేని రుణాలిప్పిస్తామని హామీ ఇచ్చారువిజయ్‌పైనే పెద్ద బాధ్యతటీవీకే అభ్యర్థుల్లో జనాలకు తెలిసినవారు 10-15 మందే ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నిలబెట్టిన 234 మందిని గెలిపించడానికి విజయ్ బాగా శ్రమించాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇందుకోసంమ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం, విజిల్ గుర్తును, తన కరిష్మాను వ్యూహాత్మకంగా ఉపయోగించడంపైనే ఆయన పనితనం ఆధారపడి ఉంటుందని వివరిస్తున్నారు.

## అస్సాంలో యూసీసీ అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

తలెత్తిన ఉద్రిక్తతలను ప్రస్తావించారు. చొరబాటుదారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదిం చడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే.. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. "అస్సాంలో మాకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వండి. రాష్ట్రానికి చొరబాటుదారుల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. అస్సాంలో యూసీసీని అమలు చేస్తాం. దాంతో చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు" అని వెల్లడించారు.

# దద్దరిల్లిన ఇరాన్

### హార్ముజ్ కోసం రంగంలోకి భారత్‌తో సహా 35 దేశాలు!

### యుద్ధాన్ని ఆపేది లేదన్న ఇరాన్

టెహ్రాన్/బీరుట్/రియాద్/అబుదాబీ, ఏప్రిల్2: అమెరికా ఇరాన్ యు ద్ధం రోజురోజుకూ భీకరంగా మారుతోంది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు 34 రోజైన గురువారం కూడా కొనసాగాయి. ఇరాన్‌లోని మధ్యప్రాచ్యంలోనే అత్యంత ఎత్తున వంతెనపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. ఇరాన్‌పై అమెరికా గగనతల ప్రవేశానికి ఆస్ట్రియా నిరాకరించింది.దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగాయి. లెబనాన్‌లో 600 మంది భారత సైనికులు మోహరించారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అంతేకాకుండా ఇరాన్ నుంచి 204 మంది భారతీయులు స్వదేశానికి వస్తున్నారని ఆయన వెల్లడించారు. యూఏఈ 19 క్షిపణులను, 26 డ్రోన్లను కూల్చివేసింది. గల్ఫ్‌లోని అమెరికా లోహ కర్మాగారాలపై ఇరాన్ దాడి చేసిందిలెబనాన్‌లోని నబాటియే ప్రావిన్స్‌లో మున్సిపల్ అధికారితో సహా 7 మంది మృతి చెందారు. శతాబ్దాల నాటి ఆరోగ్య సంస్థపై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఆరోపించింది. టెహ్రాన్‌లో ఐఆర్‌జీసీపై ఇజ్రాయెల్ భారీ దాడులు చేసింది. అమెరికా-,ఇజ్రాయెల్ దాడుల్లో టెహ్రాన్‌లో 33,000 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. అమెరికా. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం వల్ల మధ్య ఆసియాలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్‌లోని అత్యం త్య ఎత్తున హైవే వంతెనపై దాడిలో మరణాలు సంభవించినట్లు ఇరాన్ వెల్లడించింది. అల్ జజీరా కథనం ప్రకారం, టెహ్రాన్‌కు పశ్చిమ నగరమైన కరాజ్‌తో కలిపే హైవే వంతెనపై జరిగిన దాడిలో కనీసం ఇద్దరు మరణించారు. అల్బోర్జ్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ మాట్లాడుతూ, పలువురు గాయపడ్డారని, వారిని చికిత్స కోసం వైద్య కేంద్రాలకు తరలించారని ఇస్నా(ఐఎస్ఎన్ఏ) వార్తా సంస్థ పేర్కొఈ దాడి వల్ల విద్యుత్, నీటి సరఫరా లేదా పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగలేదని ఆ అధికారి తెలిపారు. ఇంకోపక్క లెబనాన్‌లో 600 మంది భారత సైనికులు మోహరించారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపిం ది. ప్రస్తుతం లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి మధ్యంతర దళం (యూనిఫిల్)లో సుమారు 600 మంది భారత సైనికులు సేవలందిస్తున్నారని, మరికొందరు రాబోయే కొద్ది రోజు ల్లో తిరిగి వస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ తరలింపునకు సహకరించినందుకు ఆయన అజర్ బైజాన్‌కు ధన్యవాదాలు తెలిపారుమరోపక్క యూఏఈ 19 క్షిపణులను, 26 డ్రోన్లను కూల్చివేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తన వాయు రక్షణ వ్యవస్థలు గురువారం 19 బాలిస్టిక్ క్షిపణులను, 26 డ్రోన్లను అడ్డుకున్నాయని 'ఎక్స్'లో రక్షణ మంత్రిత్వశాఖ తెలిపిం ది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 2,038 డ్రోన్లను, 19 క్రూయిజ్ క్షిపణులను, 457 బాలిస్టిక్ క్షిపణులను నమో దు చేసి, తిప్పికొట్టినట్లు కూడా పేర్కొందిఇదిలా ఉండగా అమెరికాతో పోరాటానికి 70 లక్షల మంది ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని టెహ్రాన్ పార్లమెంట్ స్పీకర్ అన్నారు. అమెరికా భూతల దండయాత్ర జరిగితే, సుమారు 70 లక్షల మంది ఇరానీయులు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని స్పీకర్ మహ్మద్ బఘేర్ ఖాలిబాఫ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇంకోపక్క ఇరాన్ నైరుతి ఖుజెస్తాన్ ప్రావిన్స్ అంతటా పలు దాడులు జరిగినట్లు డిప్యూటీ గవర్నర్ పేర్కొన్నారని మెహర్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. మినూ ద్వీపంపై దాడులు జరగగా, ఖొర్రమ్షహర్, అబాదాన్ నగరాల్లో రెండేసి దాడులు జరిగాయిఅక్కడ పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించాయి. ఇదిలా ఉండగా గల్ఫ్‌లోని అమెరికా లోహ కర్మాగారాలపై ఇరాన్ దాడి చేసింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికాతో సంబంధం ఉన్న ఉక్కు, అల్యూమినియం కర్మాగారాలను లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ తెలిపారు. మరోపక్క లెబనాన్‌లో నబాటియే ప్రావిన్స్‌లో నాలుగు అంతస్తుల నివాస భవనంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో మున్సిపల్ అధికారితో సహా ఏడుగురు మృతి చెందారు. ఇంకోపక్క శతాబ్దాల నాటి ఆరోగ్య సంస్థపై అమెరికా దాడి చేసిందని ఇరాన్ ఆరోపించిందిటెహ్రాన్‌లో ఐఆర్‌జీసీపై ఇజ్రాయెల్ భారీ దాడులు చేసింది. బుధవారం టెహ్రాన్‌లో ఇస్లామిక్ రిపబ్లిక్ గార్డ్ కారప్స్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడిందని అల్-జజీరా పేర్కొంది. ఈ దాడుల్లో టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ భూతల దళ స్థావరం కూడా ఉంది. ఇంకోపక్క ఇరాన్‌లోని ఖుజెస్తాన్ ఉక్కు కర్మాగారం మరమ్మతులకు ఏడాది పట్టవచ్చని డిప్యూటీ డైరెక్టర్ మెహ్రాన్ పాక్బిన్ చెప్పారు.టెహ్రాన్‌లో 33,000 ఇళ్లు ధ్వంసంమరోపక్క అమెరికా- దాడుల్లో టెహ్రాన్‌లో 33,000 ఇళ్లు ధ్వంసం అయ్యాయని టెహ్రాన్ మేయర్ ప్రతినిధి అబ్దోల్మో హర్ మొహ్మద్‌ఖానీ తెలిపారు. మరోపక్క వైమానిక దాడిలో ఇరాన్ మాజీ విదేశాంగ మంత్రికి గాయాలయ్యాయి. ఆయన భార్య మృతి చెందింది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ రాకెట్ దాడులు కొనసాగుతుండగా, రాకెట్ శకలాలు తగిలి ఇద్దరు గాయపడ్డారుమరో పక్క ఒక్క గంటలో 4 డ్రోన్లను సౌదీ అరేబియాఇరాక్‌లోని షియా పాపులర్ మొబి లైజేషన్ ఫోర్సెస్ చెందారుయుద్ధాన్ని ఆపేది లేదు : ఇరానఅమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది.

# ఎచ్చెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో క్యాడర్ మీటింగ్ నిర్వహించిన ఎంపీ కలిశెట్టి

(ప్రజాస్వామ్యం) విజయనగరం: ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతి చట్టబద్ధతపై పార్లమెంట్ ఆమోదం తెలపడంతో నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిపి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న ఎంపీ కలిశెట్టిలిలి ఎచ్చెర్ల నియోజకవర్గఎచ్చెర్ల మండలం, ప్రజల వద్దకు పాలన దిశగా విజయనగరం పార్లమెంటు సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు ముఖ్య అతిథిగా ఈరోజు ఎచ్చెర్ల నియోజకవర్గం,ఎచ్చెర్ల మండలం, పురం గ్రామ పంచాయతీ లోని టీడీపీ సీనియర్ నాయకులు, వఞ. విజయనగరం పార్లమెంటరీ కార్యదర్శి గాలి వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో క్యాడర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా పూర్వపు అధ్యక్షులు శ్రీ చౌదరి బాబ్జి గారు, శ్రీకాకుళం ఐజమీా చైర్మన్ శ్రీ చౌదరి అవినాష్ గారు, ఎచ్చెర్ల నియోజకవర్గం నాలుగు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు బెందు మల్లేశ్వర రావు గారు ,ముప్పిడి సురేష్ గారు,లంక శ్యామ్ గారు, కుమరాపు రవి గారు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ గారు,జనరల్ సెక్రటరీలు వావులపల్లి రామకృష్ణ, జిసగడం బుజ్జి,టిడిపీ సీనియర్ నాయకులు గాలి రామారావు, కొల్లి రామారావు,రైల్వే బోర్డు మెంబెర్ బాలబొమ్మన వెంకటేశ్వరరావు, కొత్తకోట అమ్మి నాయుడు, పైడి ముఖలింగం,గూరు జగదీష్,బల్లాడ అరుణారెడ్డి,పంచి రెడ్డి సత్యనారాయణ,లంక నారాయణ రావు,కలిశెట్టి సూర్యనారాయణ,ఆరెళ్ళ కృష్ణ, కొత్తపల్లి శ్రీను, అనకాపల్లి శ్రీరామ్, కోటిరెడ్డి, సర్పంచ్ రాంబాబు, మల్లేష్, దుంగ వెంకట్ రావు,సిరాపు రాము,ఎంపీటీసీ పార్వోతి రెడ్డి,





రమణా రెడ్డి, ఎలకల భాస్కర్,లక్ష్మణరావు బాసిన, తదితర నాయకులు, జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గారు మాట్లాడుతూ గౌరవ సీఎం గారు ఆదేశాల ప్రకారం ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ తో పాటు మన పార్టీ క్యాడర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతూ వస్తుంది. గౌరవ సీఎం గారు, గౌరవ లోకేష్ అన్న గారు కార్యకర్త అధినేత అనే నినాదంతో పార్టీ బలోపేతానికి నిరంతరం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తల సంక్షేమానికై, వారి అభ్యున్నతకై, వారి సమస్యల పరిష్కారానికి అలాగే తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో జరిపే కార్యకలాపాల నిమిత్తం నియోజకవర్గాల స్థాయిలో ప్రతి శుక్రవారం క్యాడర్ మీటింగ్ నిర్వహించ బడుతుందని తెలిపి, అలాగే కార్యకర్తల కష్టం, శ్రమను పార్టీ, అధిష్టానం ఎప్పుడు గుర్తించు కుంటుందని, సమయం వచ్చినప్పుడు నా మాదిరిగా ఫలితాలు వస్తాయని దానికి తగ్గట్టు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని, కొద్ది రోజుల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయకేతనం ఎగరవేసే దిశగా పనిచేయాలని, అందుకు తగ్గట్టుగా గ్రామాలలో కూటమి నాయకులతో సమన్వయం చేసుకొని 100% ఫలితాలు సాధించే విధంగా వ్యూహాలు అనుసరించి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కొరకై అమలుపరుస్తున్నటువంటి సూపర్ 6 పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులను ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చిన విజయనగరం పార్లమెంటు సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో దొంగతనాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐ.పి.ఎస్.,**

(ప్రజాస్వామ్యం) విజయనగరం :వేసవి కాలంలో జిల్లాలో దొంగతనాలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ గారు ఏప్రిల్ 3న పిలుపునిచ్చారు. వేసవి కాలంలో చాలా మంది కుటుంబ సమేతంగా ప్రజలు స్వగ్రామాలకు, పర్యటనలకు వెళ్ళడం, ఇళ్ళను ఖాళీగా వదిలి ఇతర ప్రాంతాలకు వెల్లడం, ఆరుబయట నిద్రించడం వలన దొంగతనాలు, చోరీలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కావున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళే సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, మున్సిపల్ ప్రాంతాల్లో అనగా విజయనగరం 1వ, 2వ పట్టణ, రూరల్, నెల్లిమర్ల, రాజాం, బొబ్బిలి ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్) సేవలను వినియోగించు కోవాలన్నారు. పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వడం వలన గస్తీ, పెట్రోలింగు సమయాల్లో ఆయా ఇళ్ళపై ప్రత్యేకంగా నిఘా పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ ను మొబైల్ ఫోన్లలో డౌన్లోడు చేసుకొని, పోలీసుశాఖకు రిక్వెస్ట్ పంపినట్లయితే స్థానిక పోలీసులు ఆయా ఇండ్ల పరిసరాల్లో ప్రత్యేకంగా కెమెరాలను ఏర్పాటు చేసి, ఆయా ఇండ్లను నిరంతరం గమనిస్తూ, పర్యవేక్షిస్తుంటారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.అదే విధంగా పరీక్షలు పూర్తయి వేసవి సెలవులు కారణంగా ఇంటి వద్దనే ఉంటున్న తమ పిల్లలను ఒక కంట కనిపెడుతుండాలన్నారు. ఈతల కోసం చెరువులు, నదులు, నూతుల్లో దిగకుండా చూడాలని, నిపుణుల



పర్యవేక్షణలోనే ఈత నేర్చుకొనే శిక్షణ పొందాలన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంచేందుకు, వారిలో క్రీడా ప్రతిభను, డ్రాయింగ్, సింగింగు, డాన్స్ వంటి సృజనతాత్మకమైన కళలను, నైపుణ్యాలను వెలికితీసే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. పిల్లలు చెడు స్నేహాలకు, వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా వారి ప్రవర్తనను గమనిస్తుండాలని, వారిపై ప్రేమ కనబరుస్తూనే వారు ఎక్కడకు వెళ్ళింది, ఎవరితో స్నేహం చేస్తున్నది, వారు ఏమి చేస్తున్నది గమనించాలని తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ ఎ.అర్.దామోదర్ సూచించారు.వేసవి కాలంలో దొంగతనాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ నైట్ పెట్రోలింగును, గస్తీని ముమ్మరం చేస్తున్నప్పటికి, ప్రజలు కూడా దొంగతనాల నియంత్రణకు తమవంతు బాధ్యతగా కొన్ని జాగ్రత్తలను పాటించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని కోరుతూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కొన్ని సూచనలు చేసారు.కొన్ని ముఖ్యమైన సూచనలు ఇంటిపై నిఘా పెట్టుకొనేందుకు ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటిలోకి ఇతరులు ప్రవేసించకుండా తలుపులను, కిటికీలను వేయాలని, బలమైన గడియలను, తాళాలను వేయాలన్నారు. ఇండ్లను తరుచూ గమనించే విధంగా నమ్మకమైన వ్యక్తులకు సమాచారం అందించాలన్నారు రాత్రి సమయాల్లో ఇంటి ఆవరణంలో లైట్లు వెలిగేలా చూడాలన్నారు ఇంటి పరిసరాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లయితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలన్నారు విలువైన వస్తువులను, ఆభరణాలను ఇంటిలో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవడం ఉత్తమమన్నారు బయట ప్రాంతాలకు వెళ్ళుతున్న విషయాలను సోషల్ మీడియాలోను, వాట్సాప్ స్టేటస్ ల్లో పెట్టవద్దని ప్రజలకు సూచించారు

## 'రామ్ సేన తో మేము"
# అంటూ ముస్లిం సోదరులు

**-కేపీహెచ్బీ కాలనీలో హనుమాన్ జయంతి శోభాయాత్ర**



కూకట్‌పల్లి ప్రజాస్వామ్యం ఏప్రిల్ 03: కూకట్పల్లిలో రామసేన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ కాలనీ రమ్య గ్రౌండ్‌లో నిర్వహించిన హనుమాన్ విరాట్ శోభాయాత్రలో ముస్లిం మైనారిటీ సభ్యులు "రామ్ సేన.. తో.. మేము సైతం" అంటూ పాల్గొన్నారు.సుమారువెయ్యి మంది భక్తులకు చల్లటి మజ్జిగ, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యనిర్వహకులు భాషా (సూర్య ఉదయం ఎడిటర్) మరియు షేక్ సత్తార్ సమన్వయం చేశారు. కుల-మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసి జరుపుకుంటామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రితీరాజ్, కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ నిర్వాహక సభ్యులు ,కార్యక్రమంలో ప్రముఖ సింగర్ నల్గొండ గద్దర్ నరసన్న, స్థానికులు మహబూబ్ (కచ్చిన్), సీనియర్ విలేకరులు కరీం భాయ్, నజీర్ భాయ్ ,గంగన్న , చంద్ర, రాము, రెహ్మాన్, ప్రవీణ్, షబ్బీర్, శివ ,శ్యాం సుందర్, క్రాంతి కుమార్, బాల కృష్ణ, సునీల్ , మహమ్మద్ హుస్సేన్ , చాంద్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మత సామరస్యానికి ఉదాహరణగా నిలిచిందనీ అన్నారు.

# విద్యార్థుల లక్ష్యాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి

**అవగాహన సదస్సులో**

**శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ**




తగరపువలస ప్రజాస్వామ్యం శశి విశాఖపట్నం సంగివలస క్యాంపస్ నందు 6.7.8.9.10.10o1 విద్యార్థుల కొరకు ఐఐటి మరియు నీట్ విద్యపై శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సదస్సుకు వివిధ జిల్లాల నుండి సుమారు 4000 మంది విద్యార్థిని విద్యార్థులు వారు తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు ఈ సదస్సులో శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ మా సదస్సు పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు సహకారంతో ఎక్కువమంది వస్తూ ఉంటారని పూర్వ విద్యార్థుల విజయాలు సాధించడం ద్వారానే తల్లిదండ్రులు తమని ఎక్కువగా విశ్వసిస్తారని తమ విద్యాసంస్థలో క్రమశిక్షణతో పాటు విద్య బోధన చేయడం వలన విద్యార్థులు అన్నింటా రాణిస్తున్నారు అని అన్నారు గురువులను గౌరవించేలా తమ పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలని అన్నారు శశి విద్యాసంస్థలు వైస్ చైర్మన్ మేకా నరేంద్ర మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లల శక్తి తెలియాలని దాని ఆధారంగా ఎంపీసీ లేదా బైపిసి లో చేర్పించాలని అన్నారు మంచి గురువులు మంచి మిత్రులు మంచి వాతావరణం తో పాటు మంచి విద్యాసంస్థను ఎన్నుకోవడంలోనే విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉంటుందని అన్నారు ఎక్కువ బ్రాంచ్ లు నెలకొల్పకుండా తక్కువమంది విద్యార్థులతో ఒకే క్యాంపస్ నుండి అత్యధిక ర్యాంకుల తో పాటు ప్రతి విద్యార్థి విజయానికి కృషి చేస్తున్నామని అన్నారు లాబా పేక్ష లేకుండా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రతి విద్యార్థి మీద శ్రద్ధ పెట్టి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నామని తెలిపారు ఈ సదస్సులో శశి విద్యాసంస్థలు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా క్రాంతిసుధ డైరెక్టర్ బూరుగుపల్లి రాధా రాణి క్యాంపస్ ఇంచార్జ్ వి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు విద్యార్థుల తరపున అలివేలు సత్యనారాయణ తమ విద్యార్థుల విజయాలకు శశి విద్యా సంస్థ కారణం అన్నారు

# అప్పుడు విశాఖ.. ఇప్పుడు మావిగన్..

**బ్రహ్మానందాన్ని తలపిస్తున్న జగన్: గంటా**



విశాఖపట్నం,ప్రజాస్వామ్యం వైసిపి అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవిల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీపట్నం - విజయవాడ - గుంటూరు (మావిగన్) ను రాజధాని చేయాలని ప్రతిపాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్ ను రాజధాని చేయాలనడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. సినీ నటుడు బ్రహ్మానందం సినిమాలు తగ్గించిన లోటును జగన్మోహన్ రెడ్డి తన కామెడీతో భర్తీ చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు లోక్ సభ, రాజ్య సభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా.. వైసీపీ మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని.. ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒరిస్సాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్.. ఆ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడంతో దావోస్ లో మిట్టల్ తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల కళాశాలలో నిర్వహించిన
# అవగాహన సదస్సుకు విశేష స్పందన



తగరపువలస ప్రజాస్వామ్యం విద్యార్థులు భవిషత్ ప్రణాళిక తల్లి తండ్రులు సిద్ధం చేసుకోవాలని తిరుమల విద్య సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు శుక్రవారం భీమిలి మండలం రాజుల తాళ్ళ వలస తిరుమల విద్యాసంస్థ లో శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాలు విద్యార్థిని విద్యార్థుల వారు తల్లితండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమారుగా ఈ సదస్సు పదివేల మంది హాజరయ్యారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమలరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పెంపొందించుకోవలసిన లక్షణాలు గురించి మంచి విద్య ద్వారానే మంచి భవిష్యత్తు పొందుతామని పిల్లలకి అవసరమైన సరియైన భవిష్యత్తు ప్రణాళికను తల్లిదండ్రులు అందించాలని కోరారు ఆరో తరగతి నుండి 10వ తరగతి పూర్తి చేసుకున్న పిల్లలకు తల్లిదండ్రులకు జే.ఈ.ఈ నీట్. ఐ.ఐ.టీ లు కోర్సుల పై అవగాహన కల్పించారు.డైరెక్టర్ కె. ఎన్.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో ఎలా మెలగాలి వారి ప్రగతి కోసం తల్లిదండ్రులు ఎలా ప్రవర్తించాలి అనే విషయాన్ని ఆయన వివరించారు. విద్యార్థి అనుకున్నది సాధించాలంటూ వారు అనుసరించే జీవిత విధానం గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం సత్యనారాయణ.డైరెక్టర్ ఈ మృత్యుంజయరావు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# కుడుమూరు రెవెన్యూ సర్వే నెంబరు 48 లోసాగు చేస్తున్న భూములకు సాగు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాము

ప్రజాస్వామ్యం /పాచిపెంట ఏప్రిల్ 3: వ్యవసాయ కార్మిక సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మర్రి శ్రీనివాసరావు ,రెడ్డి ఈశ్వరరావు ఈ సందర్భంగా కుడుమూరు భూ పోరాట కమిటీ కన్వీనర్ సూకురు అప్పలస్వామి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుడుమూరు రెవిన్యూ లో ఉన్న భూములను పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ 782 ఎకరాల ప్రభుత్వ భూమిని 250 కుటుంబాల గిరిజనులు, తాతల కాలం నుండి సాగు చేసుకుంటే జీవన భృతి సాగిస్తున్నప్పటికీ నేటి వరకు కూడా ఈ ప్రభుత్వ భూమికి పట్టాలు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నటువంటి ప్రభుత్వాలు. ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని గిరిజనులు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ముందువాపోయారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ గిరిజనులకు సాగు పట్టాలను జాప్యం చేయడంతోప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు రాకపోవడంతో నష్టాలు చెవి చూడవలసి వస్తుందని దీనిపై వెంటనే స్పందించి వాళ్లకు సాగు పట్టాలు అందించాలని కోరారు. ఈ ప్రభుత్వ భూముల్లో రికార్డులన్నీ ప్రభుత్వ భూమిని చెప్తే మోకాస ఇనాం పేరుతో గిరిజనులను మోసం చేసిన వారిపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ భూములను అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్వం నుండి సాగు చేస్తున్నటువంటి గిరిజనులకు వెంటనే పట్టాలు పంపిణీ చేసే విధంగా అధికారులకు, ఆదేశాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు . న్యాయంగా సాగు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేస్తున్నటువంటి శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్నటువంటి గిరిజనుల పైన నాయకులు పైన తప్పుడు కేసులు పెట్టడం సరైనది కాదని అన్నారు. పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ



పోరాటాలు ఫలితంగా సర్వేలు నిర్వహించే సాగులో ఉన్న వారికి పట్టాలు ఇస్తామని చెప్పి నేటి కూడా సర్వే వివరాలను తెలియజేయకుండా గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందిస్తామని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సాగు పట్టాలను వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడుమూరు భూ పోరాట కమిటీ నాయకులు సుర్రు గంగయ్య, కొర్ర కళ్యాణ్, కొర్ర శ్రీనివాసరావు, రాజేష్ ,సుర్రు రామారావు, సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం

## రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి డా.యువరాజ్



ప్రజాస్వామ్యం/పాచిపెంట, ఏప్రిల్ 04: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యువరాజ్ జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డితో కలిసి పాచిపెంట మండలం పెద కంచూరు గ్రామాన్ని పర్యటించి గ్రామ సమీపంలో అల్యూమినియం స్మెల్టర్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ, సర్వేయర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అప్రోచ్ రోడ్ల నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై గల అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ యువరాజ్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలంగా భూముల వినియోగంపై సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల అధికారి సీతారామ్, పాచిపెంట మండల తహసీల్దార్ రవి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి బ్రహ్మాజీ, ఏపీఐఐసీ అధికారులు, సర్వేర్లు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సౌకర్యాల లేమి పట్ల గంటా ఆగ్రహం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం సింహాచలం లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న దయనీయ పరిస్థితుల పట్ల భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి సైతం భయపడేలా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. డార్మెటరీలు టాయ్ లెట్లు, కిచెన్, స్టోర్ రూం లను పరిశీలించారు. డార్మెటరీలో బెడ్స్ విద్యార్థులు వాడుకోవడానికి వీలు లేని దారుణమైన స్థితిలో ఉన్నాయన్నారు. తీవ్ర దుర్గంధం వల్ల టాయ్ లెట్ల దగ్గరకు వెళ్లలేని దుస్థితి ఉందని.. ప్రిన్సిపాల్ కు తప్పదు కాబట్టి తనతో వచ్చారని, కేడర్ కూడా కలిసి రాలేనంత ఘోరంగా టాయ్ లెట్ల పరిసరాలు ఉన్నాయని అసంతృప్తి వ్యక్త పరిచారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితులు ఉండడం చాలా అవమానకరంగా ఉందన్నారు. నిద్రపోతున్న విద్యార్థులను ఎలుకలు కొరకడం అత్యంత బాధాకరమైన విషయంగా గంటా చెప్పారు. సిగ్గుతో తలదించుకునేలా ఉన్న గురుకుల పాఠశాల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కిచెన్, స్టోర్ కొంత పర్వాలేదని, ఎలుకల సమస్య పరిష్కారానికి చర్యలు మొదలుపెట్టారని చెప్పారు. విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు ఉంటారని, ఉచిత మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉన్నా.. పిల్లల భవిష్యత్ బాగుండాలని 90 శాతం మంది పేద తల్లిదండ్రులు లక్షల ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల స్థాయి పెంచాలన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక గురుకుల పాఠశాలలో అసంపూర్తి భవనాలు.. డార్మెటరీ.. కిచెన్.. డైనింగ్ హాల్ తదితర సమస్యలను ఇప్పటికే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లానని, పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారని వివరించారు. అనంతరం విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పురుషోది, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కంటుభుక్త రామానాయుడు, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## తర్లువాడ కి రూ. 3 కోట్ల మంజూరు

- సర్పంచ్ పాలనలో అభివృద్ధి జోరు
- కూటమి ప్రభుత్వంలో పంచాయతీకి మహర్దశ...
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కృషితో నిధుల మంజూరు...
- సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు హర్షం...



ఆనందపురం ప్రజాస్వామ్యం కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. పంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం సుమారు రూ. 3 కోట్ల నిధులు మంజూరైనట్లు స్థానిక సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు వెల్లడించారుశుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కృషితో గ్రామాభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా రూ. 78 లక్షలతో అత్యాధునిక వాటర్ స్కీమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన నిధులతో పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పన చేపట్టనున్నట్లు వివరించారు. గ్రామాభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు తాత్రాజు అప్పారావు, బంకు రాజు, మాజీ సర్పంచ్ బాలి అయ్యప్ప, మజ్జి రమేష్ నాయుడు, కోరాడ ఆదినారాయణ, మాజీ ఉపసర్పంచ్ బాలి వెంకటరాజు, ప్రస్తుత ఉపసర్పంచ్ పిల్లా సూరిబాబు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మజ్జి సన్యాసిరావు, అక్రమని ఆదినారాయణ, కోరాడ సూరిబాబు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సంపూర్ణ సహకారం అందించి నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

## 3వ వార్డులో సామాజిక భవనాలు నిర్మించండి..!

--- భీమిలి ఎమ్మెల్యే గంటాకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి

భీమునిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి జోన్ 3వ డివిజన్లో పెండింగ్ లో ఉన్న సామాజిక భవనాలు, కళ్యాణమండపాలు నిర్మించాలని కోరుతూ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు ఇచ్చిన వినతిపత్రం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు విశాఖ ఎంవిపిలో ఉన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో గంటా నూకరాజు మర్యాదపూర్వకంగా కలసి భీమిలి జోన్ 3వ డివిజన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా మంగళవీధి, ఎన్టీఆర్ కోలనీ, నేరళ్లవలస కోలనీ, అప్పికొండవీధిలో నూతనంగా సామాజిక భవనాలు నిర్మించాలని కోరారు. బోయవీధి, తోటవీధి, కృష్ణాకోలనీ, రెల్లివీధి, గొల్లలపాలెంలో ప్రసుతం ఉన్న సామాజిక భవనాలపై మరొక అంతస్తు నిర్మించి నట్లయితే స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. శిదిలావస్థలో ఉన్న మహాత్మాగాంధీ కళ్యాణమండపాన్ని పూర్తిగా పడగొట్టి నూతనంగా నిర్మించాలని గొల్లలపాలెంలో కొండపై నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం యొక్క పనులు మధ్యలో ఆగిపోయాయని త్వరతగతిన నిర్మించడానికి అధికారులకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. అదేవిదంగా ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన పరికరాలను



సమకూర్చవలసినదిగా కోరారు. 2014-19 మధ్యకాలంలో తమరు భీమిలి శాసనసభ్యులుగా, విద్యాశాఖ మంత్రిగా ఉండేటప్పుడు నిర్మించిన సామాజికభవనాలు ఉన్నాయని వాటిపై మరొక అంతస్తు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి నిధుల విడుదలకు మార్గం సుగమం చేయవలసినదిగా గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

## అన్నారావు జయంతి సందర్భంగా అన్నారావు మెమోరియల్ వెటరన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్"



భీమునిపట్నం ప్రజాస్వామ్యం అన్నారావు జయంతి సందర్భంగా భీమిలి గ్రౌండ్‌లో "అన్నారావు మెమోరియల్ వెటరన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్" ఘనంగా నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌లో భీమిలి, తగరపువలస, విజాగ్ గ్రీన్, సబరి ప్రాంతాలకు చెందిన వెటరన్ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొని ఉత్సాహంగా ఆడారు. ఈ పోటీలలో మొత్తం సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని, తమ పాత జ్ఞాపకాలను మళ్లీ మైదానంలో ఆవిష్కరించారు. మ్యాచ్‌లు క్రీడాస్ఫూర్తితో, ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టోర్నమెంట్‌లో చిట్టివలస జట్టు విజేతలుగా నిలవగా, విజాగ్ గ్రీన్ జట్టు రన్నరప్‌గా, భీమిలి జట్టు మూడో స్థానం, సబరి జట్టు నాలుగో స్థానం దక్కించుకున్నాయి. విజేతలకు మరియు ఇతర స్థానాల్లో నిలిచిన జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ క్రీడా కార్యక్రమంలో భీమిలి ఓల్డ్ ప్లేయర్స్ తరఫున శ్రీను గారు, అట్టిలి చిన్నబాబు, శైలేంద్ర రెడ్డి గారు, రాలెంగి న్నబాబు, అక్కరమాని చిన్నబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్‌ను సీతారామరాజు, రాజా, అశోక్, రేమో, వరహాల్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శైలేంద్ర రెడ్డి గారు, గంటా నూకరాజు గారు, చిన్నికుమారి గారు, నరేంద్ర గారు, చంద్రశేఖర్ గారు, సత్యనారాయణ చిన్నబాబు గారు, షణ్ముఖరావు గారు, నందకుమార్ పాల్గొని క్రీడాకారులను సత్కరించి, మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ,"వెటరన్ క్రీడాకారులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉంది. అన్నారావు గారి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ టోర్నమెంట్ ద్వారా పాత క్రీడాకారుల మధ్య అనుబంధం మరింత బలపడింది" అని తెలిపారు. ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, స్మృతుల సమ్మేళనంగా విజయవంతంగా ముగిసింది.

## చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా మిషన్ గ్రీన్ భీమిలి మరియు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం భీమిలిలో జరిగిన సమావేశంలో జనకవి ఐనాడ దుర్గా ప్రసాద్ మాటాడుతూ ఛత్రపతి శివాజీ లాంటి వీరుల గాథలు తెలుసుకుని వారు సమాజానికి చేసిన మంచిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తరువాత తరానికి శివాజీ మహారాజ్ లాంటి వారి చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మిషన్ గ్రీన్ భీమిలి ప్రతినిధి గుల్లల వెంకటేష్ మాట్లాడుతూ మహాలక్ష్మీ పురం లోని ఈ స్థలంలో ప్రతీ నెలా చరిత్ర కారులు, మహానుభావులు మరియు స్వతంత్ర సమరయోధులను యువతరానికి జ్ఞప్తికి తెచ్చే కార్యక్రమాలను చేపడుతున్నామని, స్మృతిస్థల్ గా దీనికి నామకరణం చేశామని చెప్పారు. దేశం కోసం తమ ధన, మాన ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల విశేషాలను ఇక్కడ యువత కోసం ఉంచుతున్నామని, యువతరం ఆ మహానుభావుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) సభ్యులు కాళ్ళ సన్నీ, గుగ్గిళ్ళ సాయి, మిషన్ గ్రీన్ భీమిలి ట్రస్టు అధ్యక్షుడు ముమ్మిడిశెట్టి ఆదిత్య, పప్పు భరద్వాజ్, యరబాల సత్యనారాయణ, ఏచూరి విక్రమాదిత్య, కట్టమూరి వెంకటేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022